# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.17-05-2018 గురువారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,

విజయవాడ, తేది.08-05-2018. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/104- ది.11-04-2018 బుధవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/105- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/106- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక స్థలములలో కొన్ని భవనములు శిధిలావస్థలో ఉన్నవి. సదరు ఆస్తులపై ఏ విధమైన ఆదాయము రాక, నిరుపయోగముగా ఉండి, స్థలములలో కొంత మేర ఆక్రమణలు జరుగు అవకాశము ఉన్నది. ప్రస్తుతము, నగరపాలక సంస్థ ఆర్థిక వనరులను పెంపొందించుకొను అవసరము ఉన్నందున, ఈ క్రింద తెలియజేయబడిన నాలుగు స్థలములందు పబ్లిక్ ప్రైవేటు పార్టనర్షిప్ (PPP) Mode ద్వారా మరియు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ (BOT) సిస్టమ్ ననుసరించి అభివృద్ధి పరచుకొనుటకు అనుమతి కోరటమైనది.

| Sl. No. | Location | Existing Land Position | Total Extent of site in Sq. Yds. | Total exten Value as per Registration Department Rs. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Labbipet, Brundavan Colony, Vijayawada, Ward No.11, Block No.23, NTS No.1242. | Municipal Quarters Building. But, it is in dilapidated condition. | 1880 @ Rs. 44,000 per Sq. yd. | 8,27,20,000 |
| 2 | Hanumanpet, Vijayawada, Ward No.8, Block No.32, NTS No.972/1. | Jandhyala Dakshinamurthy School. It is in dilapidated condition and school also shifted to another area. | 2300.19 @ Rs.38,500 per Sq. yd. | 8,85,57,315 |
| 3 | Vijayawada Municipal Corporation Guest House, Ward No.10, Block No.10, NTS No.329. | Old Guest House building existing in the middle of the Vijayawada city. | 3712 @ Rs.60,500 per Sq. yd | 22,45,76,000 |
| 4 | Kabela, Ward No.13, Block No.1, NTS No.6/1 | Vacant Site | 4453 @ Rs.22,000 per Sq. yd. | 9,79,66,000 |

పైన చూపబడిన వరుస నెం.1, 2 మరియు 4 ప్రదేశములలో Residential / Commercial Apartments నిర్మాణము చేపట్టుటకు మరియు వరుస నెం.3లో తెలియజేయబడిన మునిసిపల్ గెస్ట్ హౌస్ ప్రాంతములో Three Star Hotel నిర్మించిన యెడల సదరు ఏరియాలలో ఆహ్లాదమును పెంపొందించి నగరపాలక సంస్థకు ఆదాయ వనరులను సమకూర్చుకొనవచ్చును.

కావున, ప్రభుత్వం G.O.Ms.No.160 MA&UD Department, dt.06-04-2006 ప్రకారం పైన తెలిపిన నాలుగు ప్రదేశములలో PPP Mode and BOT System ద్వారా భవనములు నిర్మించుటకు సదరు ప్రాజెక్టును సూపర్వైజింగ్, మోనిటరింగ్, బిడ్ ప్రాసెస్, మేనేజిమెంట్ ఆఫ్ EOI (Expression of Interest), ప్లాన్స్, ఫైనాన్స్, ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కొరకు ఈ క్రింద తెలియజేయబడిన అధికారులతో కమిటీని ఏర్పాటు చేయుటకు అనుమతి కోరటమైనది.

| | |
|---|---|
| 1) Commissioner, VMC. | Chairman |
| 2) The Chief Engineer, VMC. | Member |
| 3) The Chief City Planner, VMC. | Member |
| 4) Examiner of Accounts, VMC. | Member |
| 5) Estate Officer, VMC. | Convener & Member |
| 6) Representative of the Consultancy Organization (to be appointed). | Member |

మరియు PPP Mode పద్ధతిని అనుసరించి నిర్మాణ ప్రాజెక్టును పరిశీలించుటకుగాను, టెక్నికల్ కన్సల్టెంట్ ను నియమించుకొనవలయును. సదరు కన్సల్టెంట్ ఈ దిగువ తెలిపిన ప్రాజెక్టు వర్క్స్ పూర్తిగా పరిశీలించి కన్సల్టెన్సీ సంస్థ ప్రతి కట్టడమునకు విడివిడిగా అవసరమై యున్న ప్రాధమిక పత్రములు (సర్టిఫికేట్స్) తయారుచేసి, కమిటీ నందు సమీక్ష చేసిన తదుపరి ఇంకనూ తయారు చేయవలసిన డాక్యుమెంట్లను, తీసుకొనవలసిన చర్యలను నిర్ణయించి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి అందజేయవలెను.

పైన తెలిపిన ప్రాజెక్టు ద్వారా కట్టడములు PPP Mode మరియు BOT System ద్వారా, ప్రాజెక్టును చేపట్టుటకు అనుసరించవలసిన విధి విధానములను పైన తెలియజేయబడిన కమిటీ సభ్యులతో మరియు టెక్నికల్ కన్సల్టెంట్ తో చర్చించి, తగు చర్యలు తీసుకోవటానికి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఆథరైజేషన్ ఇవ్వవలసినదిగా అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-121423/2017)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.154, తేది.09-08-2017; తీర్మానము నెం.161, తేది.15-09-2017 మరియు తీర్మానము నెం.211, తేది.13-12-2017 లందు వాయిదా వేయడమైనది.)

4/107- **ఈ కార్యాలయము లేఖ No :Rc.E3-155972, Dt. 02-12-2016 లో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి దీపముల విభాగమునకు సంబంధించిన మూడు సర్కిల్ లలో (AE-1, 2 & 3) గల సర్వీసబుల్ మరియు అన్ -సర్వీసబుల్ పాత ఎలక్ట్రికల్ మెటీరియల్స్ ను విజయవాడ నగరపాలక సంస్థ వారిచే ఈ క్రింది పట్టికలో నిర్ణయించబడిన రేట్ల ప్రకారము ఈ ఆక్షన్ పద్ధతి ద్వారా వేలమువేయవలసినదిగా MSTC విజయవాడ వారిని కోరడమైనది.**

ఇందుపై MSTC విజయవాడ వారు నిర్వహించిన ది.06-02-2018 మరియు ది.07-02-2018 నాడు ఈ ఆక్షన్ ద్వారా ఈ క్రింద పేర్కొన్న సర్వీసబుల్ మరియు అన్ -సర్వీసబుల్ మెటీరియల్స్ కు వేలము నిర్వహించినారు.

| Sl. No. | Description of the Item | Serviceable | | | |
|---|---|---|---|---|---|
| | | Qty | Rate | VMC Resever Price | MSTC Mat. Value (161329) |
| 1 | 40 W Tubelight Fixtures | 11800 | 300 | 3540000 | 425100 |
| 2 | 70 W S.V Lamp Fixtures | 1250 | 850 | 1062500 | 150100 |
| 3 | 140 W Cosmo Polis Fixtures | 190 | 850 | 161500 | 2.00 |
| 4 | 150 W S.V.Lamp Fixtures | 4870 | 1000 | 4870000 | 1000100 |
| 5 | 250 W S.V.Lamp Fixtures | 2355 | 1500 | 3532500 | 1655101 |
| 6 | 2 x 400 W S.V.Lamp Fixtures | 200 | 3000 | 600000 | 225101 |
| | **TOTAL** | **20665** | | **13766500** | **3455504** |

| Sl. No. | Description of the Item | Un-Serviceable | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Qty | Rate | VMC Resever Price | MSTC Mat.Value (161328) | GST (12%) | TCS (1%) | TOTAL |
| 1 | 40 W Tubelight Fixtures | 4688 | 120 | 562560 | 376786 | 45214 | 4262 | 426262 |
| 2 | 70 W S.V Lamp Fixtures | 470 | 300 | 141000 | 190100 | 22812 | 2150 | 215062 |
| 3 | 140 W Cosmo Polis Fixtures | 85 | 340 | 28900 | 61000 | 7320 | 690 | 69010 |
| 4 | 150 W S.V.Lamp Fixtures | 2030 | 500 | 1015000 | 1180555 | 141667 | 13354 | 1335576 |
| 5 | 250 W S.V.Lamp Fixtures | 620 | 825 | 511500 | 455001 | 54600 | 5147 | 514748 |
| 6 | 2 x 400 W S.V.Lamp Fixtures | 70 | 1200 | 84000 | 81100 | 9732 | 917 | 91749 |
| | **TOTAL** | **7963** | | **2342960** | **2344542** | **281345** | **26520** | **2652407** |

పై ఉదహారించిన పట్టికల ప్రకారము MSTC విజయవాడ వారు నిర్వహించిన సర్వీసబుల్ మరియు అన్-సర్వీసబుల్ ఈ ఆక్షన్ ను పరిశీలించగా సదరు మెటీరియల్స్ లో గల అన్ -సర్వీసబుల్ 70W S.V లాంప్ ఫిక్చర్స్ ,140W కాస్మో పోలిస్ ఫిక్చర్స్ మరియు 150W S.V లాంప్ ఫిక్చర్స్ లకు ఈ ఆక్షన్ వేలం ప్రక్రియ ద్వారా నిర్ణయించబడిన రెట్ల కంటే అధికముగా రేటు వచ్చినది. నగరపాలక సంస్థ వారిచే ఈ ఆక్షన్ వేలం ప్రక్రియ ఈ క్రింది విధముగా ఉన్నది.

| Sl. No. | Description of the Item | Un-Serviceable | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Qty | Rate | VMC Resever Price | MSTC Mat. Value (161328) | GST (12%) | TCS (1%) | TOTAL |
| **1** | 70 W S.V Lamp Fixtures | 470 | 300 | 141000 | 190100 | 22812 | 2150 | 215062 |
| **2** | 140 W Cosmo Polis Fixtures | 85 | 340 | 28900 | 61000 | 7320 | 690 | 69010 |
| **3** | 150 W S.V.Lamp Fixtures | 2030 | 500 | 1015000 | 1180555 | 141667 | 13354 | 1335576 |
| | **మొత్తము** | **2585** | | **1184900** | **1431655** | **171799** | **16194** | **1619648** |

కావున ఆఫీస్ వారికీ తెలిజేయడమైనది ఏమనగా MSTC విజయవాడ వారు నిర్వహించిన ఈ - ఆక్షన్ లో పై తెలిపిన అన్ -సర్వీసబుల్ పాత ఎలక్ట్రికల్ మెటీరియల్స్ విజయవాడ నగరపాలక సంస్థ వారిచే నిర్ణయించబడిన రేట్ల కంటే అధికముగా వచ్చినందున సదరు పై పట్టికలో తెలుపబడిన **2585** అన్ -సర్వీసబుల్ మెటీరియల్స్ ను MSTC విజయవాడ వారు ఈ వారి వద్ద నుండి ,ఆక్షన్ ద్వారా హెచ్చు మొత్తము ఇవ్వజూపిన వారికీ – మొత్తము పైకము విజయవాడ నగరపాలక సంస్థ ఖజానాకు జమ అయిన పిదప ఈ ఆక్షన్ - - లో పై తెలిపిన అన్‌సర్వీసబుల్ పాత ఎలక్ట్రికల్ మెటీరియల్స్ హెచ్చు పాటదారులైన **మెసర్స్ ఫైజి ఆటోమొబైల్స్** మరియు **మెసర్స్ పూజ ట్రేడింగ్ కంపెనీ** వారికీ అప్పగించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.E3-155972/2016)

**శ్రీ మతి షేక్ బీజాన్ బి , 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

5/108- స్థానిక 36వ డివిజన్ లో గల SNMC ఉర్దూ స్కూల్ నందు 9, 10 తరగతులు పెంచవలసినదిగా కౌన్సిల్ నందు తీర్మానం చేయడం జరిగినది. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వెంటనే స్కూల్ అదనపు తరగతుల కొరకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:**

6/109- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించిన తీరు సహేతుకంగా జరుగలేదు. ఆనాడు B.J.P ప్రత్యేక హోదా 5 సం.లు కాదు 10 సం.లు ఇవ్వాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడగటం జరిగింది. B.J.P అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక హోదా ఇస్తారని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 4 సం.లు వేచి చూశారు. కానీ ఇవ్వలేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ లేఖ వ్రాయాలని ప్రతిపాదించుచున్నాను.

7/110- 1) A.M.C Complex, 2) N.T.R Complex మరియు 3) ఇందిరాగాంధీ స్టేడియమ్, 3వ అంతస్తు ఎక్కవలయునంటే ప్రజలకు ఇబ్బందిగా ఉంది. కనుక, ప్రజల సౌకర్యార్ధం Lift ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

8/111- 28వ డివిజన్ పరిధిలో ఆంధ్ర ప్రదేశ్ హౌసింగ్ బోర్డు ద్వారా మా ప్రాంతంలో పేద, మధ్య తరగతి ప్రజలకు నివాసం ఉండేందుకు తక్కువ ధరలో ఇళ్ళు నిర్మించి ఇస్తున్నారు. కానీ ఆ ప్రాంతములో ఇళ్ళు నిర్మించి లబ్దిదారులకు కేటాయించి వదిలివేస్తున్నారు. కానీ రోడ్లు, కాలువలు, మంచినీటి వసతులు కల్పించుటలేదు. కనీసం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన (ప్రజలకు) లబ్దిదారులకు ఎటువంటి మౌళిక వసతులు కేటాయించుటలేదు. మన కార్పోరేషన్ ద్వారా A.P.Hosing Board వారికి లెటరు వ్రాయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

9/112- విజయవాడ నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో ఉన్నటువంటి స్వర్గపురి నందు ఎలక్ట్రికల్ క్రిమిటోరియం మరియు సాధారణ దహన సంస్కార ప్రక్రియ కొనసాగుచున్నది. నగరంలో వివిధ డివిజన్లలో మృతి చెందిన వారిని, ప్రభుత్వ హాస్పటల్లో మృతి చెందిన అనాధ శవాలకు దహన కార్యక్రమం జరుగుతుంది. నగరపాలక సంస్థ ”2018-2019” బడ్జెట్ నందు “పేజి నెం.150” లో గల డివిజన్ల అభివృద్ధి కొరకు కార్పోరేటర్లకు కేటాయించిన నిధుల “12 కోట్లు” లో నుండి స్వర్గపురి అభివృద్ధి నిమిత్తము కొందరు కార్పోరేటర్లు వారి డివిజన్స్ కి కేటాయించిన నిధులలో కొంత భాగం కేటాయించడానికి అంగీకరిస్తూ వారు కమీషనరు గారికి లెటర్లు ఇచ్చియున్నారు. వారి అంగీకారమునకు ధన్యవాదాలు తెలియజేస్తూ వెంటనే స్వర్గపురి అభివృద్ధికి ఆ నిధులు కేటాయించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

10/113- 27వ డివిజన్ లోని అల్లుడిపేటలో రేకుల షెడ్డులో మదరసా కలదు. ఆ యొక్క మదరసాను రేకుల షెడ్డు తీసివేసి బిల్డింగును ఏర్పాటు చేసి ఉర్దూ ఘర్ కన్ కమిటీ హాల్ గా నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

11/114- నగరపాలక సంస్థ కళ్యాణమండపములు, కమ్యూనిటీ హాల్సు, అద్దె నిర్ణయించి ఆక్షన్ కు వెళ్ళాలని ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహార్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

12/115- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన తుమ్మలపల్లి కళాక్షేత్రమును వారమునకు ఒకసారి ఆదివారం పేద కళాకారులకు, నాటక అకాడమీలకు ఉచితముగా ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

13/116- 42వ డివిజనులోని వివిధ రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారములు చేయుచున్నారు. వారివలన ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుటయే గాక, శానిటేషన్ చేయుటకు చాలా కష్టంగా ఉన్నది. కావున, వాటిని వారి బిల్డింగులలోనే చేసుకొనునట్లు రోడ్లపై ఉన్న వాటిని తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

14/117- 42వ డివిజను ఏలూరు కాలువ గట్టున గత 15 సం.లుగా 50 కుటుంబాల వారు నివసించుచున్నారు. గౌ.ముఖ్యమంత్రి గారు విజయవాడ నగర పర్యటనలో భాగంగా వారికి ఇళ్ళు కేటాయించవలసినదిగా చెప్పి యున్నారు. కావున వారికి వెంటనే ఇళ్ళు ఇప్పించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

15/118- 43వ డివిజను నందు సాంబమూర్తి రోడ్డు బావాజీపేట 5వ లైను ఎదురుగా భారత రాజ్యాంగ నిర్మాత దళితుల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహమును ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

16/119- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో అంగన్వాడీ కేంద్రం లేక చాలా ఇబ్బందులు పడుచున్నారు. మన కమ్యూనిటీ హాల్ ప్రక్కన చిన్న స్థలం ఉన్నది. తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడీ కేంద్రమునకు పంపించాలని 1 KM దూరం నడవాల్సి వస్తున్నదని అంటున్నారు. కావున ఈ సెంటర్ లో వాళ్లకు స్థలం కేటాయిస్తే అంగన్వాడీ కేంద్రం వాళ్ళు Central Government Funds తో నిర్మాణం చేసుకుంటామన్నారు. దయచేసి ఆ స్థలాన్ని వాళ్లకి ఇప్పించవలసినదిగా మిమ్మల్ని కోరుచున్నాము.

17/120- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో ఎర్రకట్ట Pipe line నిమిత్తము ఇళ్ళను తొలగించారు. కొంతమంది పనులకు వెళ్ళటం వలన door lock లు ఉండిపోయినవి. ప్రజలు ఎన్నోసార్లు హౌసింగ్ అధికారులను అడిగినా సమాధానం చెప్పుట లేదు. సంవత్సరం క్రితం తీసినారు. 15 మందికి door lock ఉంది పోయినవి. వాళ్ళ దగ్గర Residency proofs అన్ని

ఆధారాలు ఉన్నాయి. కావున, హౌసింగ్ అధికారుల్ని పరిశీలించి ఆ పేద, మధ్య తరగతి ప్రజలకు న్యాయం చేయవలసినదిగా మిమ్మల్ని కోరుచున్నాను.

18/121- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో Noor Mohammad Urdu ప్రాథమిక స్కూల్ నందు 6, 7 తరగతులు పెంచవలసినదిగా కోరుచున్నాము. ఇంకొకటి కంసాలీపేటలో కూడా 5వ క్లాసు వరకే ఉన్నది. ఈ స్కూల్ పేరు తమ్మిన పోతురాజు నగరపాలక సంస్థ స్కూల్ లో 6, 7 తరగతులు పెంచవలసినదిగా కోరుచున్నాము. మా డివిజన్ లో చాలామంది పేద, మధ్య తరగతి ప్రజలు నివసిస్తూంటారు. తల్లిదండ్రులు మా ఆడపిల్లలు స్కూల్ కి వెళ్ళాలంటే 3 KM వెళ్ళాల్సి వస్తున్నది. ఈ రెండు స్కూల్స్ 6, 7వ తరగతి వరకు అదనపు తరగతుల కొరకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

19/122- విజయవాడ 36వ డివిజన్ వించిపేట, గాంధీబొమ్మ సెంటర్ వద్ద గల అబోతుల అప్పన్న పాకలు లో గల షుమారు 2 వేల గజాల స్థలంలో గడచిన కొన్ని దశాబ్దాలుగా ‘40’ కుటుంబాలు నివసిస్తున్నాయి. తాత, తండ్రుల కాలం నుండి ఇదే ప్రాంతం లో నివసిస్తున్న వీరు తాము నివసిస్తున్న ఈ స్థలాన్ని క్రమబద్ధీకరించి, తమకు పట్టాలు ఇచ్చి పన్నులు వేయవలసినదిగా కోరుతున్నారు. కావున, పై స్థలాన్ని క్రమబద్ధీకరించి, వారికి పన్నులు వేసి, పట్టాలు మంజూరు చేయవలసినదిగా కోరుతున్నాను. తద్వారా ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలియజేస్తున్నాను.

**<u>శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

20/123- విజయవాడ నగరము నందు రోజు రోజుకీ స్థలముల వాల్యూ రిజిస్ట్రేషన్ పెంచుట వలన ఖాళీ స్థలముల పన్ను తీవ్ర భారమవుచున్నది. కావున, దానిని కూడా ఇంటిపన్ను తరహాలో జోనల్ పద్ధతిలో విధించవలసినదిగా ఎంత కట్టుబడి వస్తుందో అంతకు మాత్రమే వేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కొరకు పంపించవలసినదిగా కోరుచున్నాను.

21/124- 42వ డివిజను లోని రాజగోపాలచారి మార్కెట్ మొత్తం 60 సం.ల క్రితం కట్టినది. అది పూర్తిగా పాడైపోయి పడిపోయే స్థితికి వచ్చి ఉన్నది. దానివలన ఏదైనా జరగరానిది జరిగే అవకాశం కలదు. కావున, వెంటనే పడగొట్టి టెండరు పిలిచి కాంట్రాక్టరుకు ఇప్పించి కట్టించవలసినదిగా దానిని కౌన్సిల్ ద్వారా ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

22/125- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రజలు కట్టుకునే బిల్డింగులకు అతిక్రమణలు ఎక్కువగా ఉంటున్నవి. కావున, వాటిని నిరంతరాయముగా బిల్డింగు రెగ్యులేషన్ స్కీమును ఎంత పర్సెంట్ కడితే అంత పర్సెంట్ రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం కట్టించుకొనవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

23/126- M/s. A.G.K. FACILITY MANAGEMENT SERVICES PRIVATE LIMITED, HYDERABAD అను వారికి నామినేషన్ పద్ధతిన విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు వి.ఎం.సి. లోని టాయిలెట్స్ మెయింటెనెన్స్ ఆర్డరు ఇచ్చియున్నారు. ఇప్పటివరకు వచ్చిన ఆర్డరుకు స్టాండింగ్ కమిటీ నుంచి గానీ, కౌన్సిల్ నుంచి గానీ ఎటువంటి అనుమతి లేనందువలన తదుపరి చర్యలు తీసుకొను వరకు ప్రస్తుతము ఇచ్చిన వర్కు ఆర్డరును రద్దు చేయవలసినదిగా కోరుచున్నాము.

M/s. A.G.K. FACILITY MANAGEMENT SERVICES PRIVATE LIMITED, HYDERABAD ఎటువంటి బిల్లులు చెల్లింపులు చేయవద్దు. ఇప్పటివరకు చేసిన యెడల చెల్లింపులు వివరములు తెలియపరచవలెను.

అదేవిధముగా టాయిలెట్స్ మెయింటెనెన్స్ M/s. A.G.K. FACILITY MANAGEMENT SERVICES PRIVATE LIMITED, HYDERABAD వారికి అప్పచెప్పిన హైటెక్ శానిటేషన్ కు చెందిన పుష్కర టాయిలెట్స్ ను హైటెక్ శానిటేషన్ వారికి స్టాండింగ్ కమిటీ మరియు కౌన్సిల్ వారి అనుమతితో 5 సం.ల కాలము లీజు ఉన్నందున యధావిధిగా హైటెక్ శానిటేషన్ వారికి మెయింటెనెన్స్ బాధ్యత అప్పచెప్పవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

24/127- భారత కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ 2 రాష్ట్రాలుగా విభజించిన సందర్భముగా విభజన చట్టంలో పొందుపరచబడిన విధముగా కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా నిబంధనలు అమలు జరపాలని పార్లమెంటులో ప్రకటించినది. కానీ గడచిన 4 సంవత్సరాలు ప్రత్యేక హోదా హామీని అమలుజరపనందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కుంటు పడినది. కేవలం ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడం వలన జరిగిన నష్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉన్నది. ఇప్పటికైనా విభజన చట్టములో పొందుపరచబడిన అంశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా నిబంధనలు తప్పక అమలు జరుపుటకు తగు చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

25/128- నగరములో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు పొందుచున్న లబ్దిదారుల నివాసాలు కృష్ణా పుష్కరాలు మరియు వివిధ రోడ్లు అభివృద్ధి నిమిత్తము తొలగించి జక్కంపూడి, వై.ఎస్.ఆర్.కాలనీ, సింగ్ నగర్, వాంబే కాలనీ తదితర ప్రాంతాలకు నివాసాలు బదిలీ చేయబడి యున్నారు. దీనివలన పింఛన్లు పొందే లబ్దిదారులు వృద్ధాప్య, అనారోగ్య కారణాల రీత్యా బెడ్ రెస్టులో కదలలేని పరిస్థితిలో ఉండి ప్రస్తుత నివాస ప్రాంత డివిజన్ల నుండి గతములో తొలగించబడిన నివాస ప్రాంతం పింఛన్లు పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చి వారి పింఛన్లు పొందుటకు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.

కావున, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు పొందే లబ్దిదారుల పింఛన్లు వారు ప్రస్తుతము నివసిస్తున్న ప్రాంత డివిజన్ల లో నున్న పింఛన్ పంపిణీ కేంద్రాల వద్దనే పింఛన్లు తీసుకొనుటకు అవసరమైన బదిలీ చర్యలు వెంటనే చేపట్టి వారికి తగిన న్యాయం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

26/129- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల "తుమ్మలపల్లి కళాక్షేత్రం" ను పేద కళాకారులకు నాటకములకు వారానికి ఒక్కరోజు అనగా ఆదివారం నాడు ఉచితముగా ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ బుద్ధా వెంకటేశ్వర రావు, ఎమ్.ఎల్.సి., గారి ప్రతిపాదన:**

27/130- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని తుమ్మలపల్లి కళాక్షేత్రమును కళాకారుల కోసం ఒక రోజు ఆదివారం ఉచితముగా ఇచ్చుట కొరకు నగరపాలక సంస్థ తీర్మానము ద్వారా ప్రభుత్వానికి ఆమోదం కొరకు ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

28/131- నగరములో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు పొందుచున్న లబ్దిదారుల నివాసాలు కృష్ణా పుష్కరాలు, రోడ్ల అభివృద్ధి సందర్భముగా జక్కంపూడి, వై.ఎస్.ఆర్.కాలనీ, సింగ్ నగర్, వాంబే కాలనీ తదితర ప్రాంతాలలో పునరావాసం కల్పిస్తూ బదిలీ చేసి ఉన్నారు. వారు పింఛన్లు పొందుటకు పాత నివాస డివిజన్ లకు వచ్చి పింఛన్లు పొందాలంటే అనారోగ్యం, వృద్ధాప్యముతో బెడ్ రెస్టులో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.

కావున, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు లబ్దిదారుల ప్రస్తుత నివాస ప్రాంత పింఛను పంపిణీ కేంద్రాలలో పునరావాస ప్రాంత నివాస లబ్దిదారుల పింఛన్లు పొందునట్లు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

29/132- విజయవాడ నగరములో వేసవి కాలము పూర్తి అయ్యే లోపు నగర పరిధిలో ఉన్నటువంటి డ్రైన్లు పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తి అగునట్లు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

30/133- ప్రజాసాధికార సర్వే విజయవాడ నగర పరిధిలో వీలైనంత త్వరగా పూర్తి చేయు దిశగా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

31/134- B.P.S కు వసూలు చేసినటువంటి నిధులను నగరపాలక సంస్థకు సంబంధించిన అభివృద్ధి పనులకు కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

32/135- పుష్కర పనులలో భాగముగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహమును అలంకార్ సెంటర్ నందు గల రామకృష్ణ పంతులు గారి విగ్రహము ప్రక్కన పునః ప్రతిష్టించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

33/136- P.M.A.Y. హౌసింగ్ స్కీమ్ క్రింద 12000 ఇళ్ళు ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసినది. వాటిని త్వరగా లబ్దిదారులకు అందించే దిశగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

34/137- స్థానిక 36వ డివిజను నందు గల ఇస్మాయిల్ వీధిని వేయుట కొరకు గతములో కమీషనరు గారికి లెటరు ఇవ్వడం జరిగినది. కమీషనరు గారు మైనార్టీ బడ్జెట్ నుండి కేటాయిస్తామని వివరణ ఇవ్వడం జరిగింది. కానీ కమీషనరు గారు పర్యవేక్షణకు వెళ్ళినప్పుడు రోడ్డు బాగుగానే ఉన్నదని చెప్పడం జరిగినది. కానీ చిన్న వర్షపు నీరు వచ్చినా సరే రోడ్డు మొత్తము మునిగిపోవుచున్నందున రోడ్డును ఎత్తు లేపి రోడ్డును నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

35/138- బడ్జెట్ 2018-2019 నందు ప్రతి డివిజన్ కు 20 లక్షలు కేటాయించినారు. డివిజన్ లో అభివృద్ధి కొరకు మరొక 30 లక్షలు అనగా మొత్తము డివిజన్ కు 50 లక్షలు కేటాయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

36/139- విజయవాడ నగరపాలక సంస్థచే నిర్వహించబడుచున్న వివిధ పాఠశాలల్లో పనిచేయుచున్న కంటింజెంట్ సిబ్బందికి చెల్లించబడుచున్న వేతనములలో ఇ.యస్.ఐ. 4.75% మరియు ఇ.పి.యఫ్ 13.36% లను వారి వేతనముల నుండి మినహాయించి అదే దామాషాలో నగరపాలక సంస్థ నిధుల నుండి మంజూరు చేసి మొత్తమును సదరు విభాగములకు

| క్రమ సంఖ్య | పని వివరములు | సిబ్బంది సంఖ్య | వేతనము నెలకు | వేతనము నెలకు (3x4) | వి.యం.సి. షేర్ | | ఉద్యోగి జీతము నుండి మినహించవలసిన షేర్ | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ESI | EPF | ESI | EPF | |
| | | | | | 4.75% | 13.36% | 1.75% | 12% | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | హైస్కూల్లో పనిచేయు | 9 | 8000 | 72000 | 3420 | 9619 | 1260 | 8640 | 94939 |
| | కంటింజెంట్ సిబ్బంది | 13 | 4000 | 52000 | 2470 | 6947 | 910 | 6240 | 68567 |
| | రోజుకు రూ.350 చొప్పున పొందువారు | 2 (un skilled) | 10500 | 21000 | 998 | 2806 | 368 | 2520 | 27692 |
| మొత్తము | | 24 | | 145000 | 6888 | 19372 | 2538 | 17400 | 191198 |
| 2 | ఎలిమెంటరీస్కూల్లో పనిచేయు కంటింజెంట్ సిబ్బంది | 32 | 8000 | 256000 | 12160 | 34202 | 4480 | 30720 | 337562 |
| | | 47 | 4000 | 188000 | 8930 | 25117 | 3290 | 22560 | 247897 |
| | రోజుకు రూ.350 చొప్పున పొందువారు | 7 (un skilled) | 10500 | 73500 | 3491 | 9820 | 1286 | 8820 | 96917 |
| మొత్తము | | 86 | 22500 | 517500 | 24581 | 69139 | 9056 | 62100 | 682376 |
| సంపూర్ణ మొత్తము (1)+(2) | | 110 | | 662500 | 31469 | 88511 | 11594 | 79500 | 873574 |

కావున, పై తెలుపబడిన విధముగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు అగు మొత్తము రూ.1,04,82,888/-లు (అక్షరాలా ఒక కోటి నాలుగు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకు అంచనాలు తయారు చేసి మంజూరు కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.K4-134967/2015) ; (E.F. No.91093)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.17-05-2018 గురువారం ఉదయం గం.10.30 ని.లకు జరిగిన**

**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**<u>సభ్యుల హాజరు</u>**

1) శ్రీ కోనేరు శ్రీధర్,
మేయర్ మరియు సభాధ్యక్షులు.
2) శ్రీ గోగుల వెంకట రమణారావు,
డిప్యూటీ మేయర్.
3) శ్రీమతి పిన్నమనేని శివరంజని
4) శ్రీమతి దేవినేని అపర్ణ
5) శ్రీమతి దాసరి మల్లేశ్వరి
6) శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
7) శ్రీమతి సహేరా బాను
8) శ్రీమతి దోమకొండ జ్యోతి
9) శ్రీ మొహమ్మద్ నజీర్ హుస్సేన్
10) శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
11) శ్రీమతి కొత్త రమాదేవి
12) శ్రీ చెన్నుపాటి గాంధి
13) శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14) శ్రీ కావటి దామోదర రావు
15) శ్రీ మద్దా శివ శంకర్
16) శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
17) శ్రీమతి వీరమాచినేని లలిత
18) శ్రీమతి కోసూరు శైలజ
19) శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి
20) శ్రీ పల్లెం రవి కుమార్
21) శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
22) శ్రీ చందన సురేష్
23) శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
24) శ్రీ షేక్ హబీబుల్లా
25) శ్రీ యేదుపాటి రామయ్య
26) శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి
27) శ్రీమతి గుర్రం కనకదుర్గ
28) శ్రీమతి నాగోతి నాగమణి
29) శ్రీమతి సుకాశి సరిత
30) శ్రీమతి టిప్పరమల్లి జమల పూర్ణమ్మ
31) శ్రీమతి షేక్ బీజాన్ బి
32) శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
33) శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
34) శ్రీ ఉత్తంచంద్ భండారి
35) శ్రీ షేక్ అసిఫ్
36) శ్రీమతి పైడిమాల సుభాషిణి
37) శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
38) శ్రీమతి కొండపల్లి అనసూయ
39) శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
40) శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
41) శ్రీ గండూరి మహేష్
42) శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
43) శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
44) శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
45) శ్రీమతి ఎరుబోతు శ్రావణి
46) శ్రీమతి మొహమ్మద్ కరీమున్నీసా
47) శ్రీమతి పిరియా జగదాంబ
48) శ్రీ నందెపు జగదీష్
49) శ్రీమతి పైడి తులసి
50) శ్రీమతి అవుతు శ్రీశైలజ

**<u>కో – ఆప్టెడ్ సభ్యులు :</u>**

1) శ్రీ మహమ్మద్ ఫతావుల్లా
2) శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3) శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

**<u>ఎక్స్-అఫీషియో సభ్యులు :</u>**

1) శ్రీ బొడ్డు నాగేశ్వర రావు , MLC.

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**<u>సంతాప తీర్మానము:</u>**

శ్రీ మేడా రాములు గారు 50వ డివిజను కార్పోరేటరుగా 1987 నుండి 1992 వరకు మరియు 2000 నుండి 2005 వరకు నగరపాలక సంస్థకు వారి సేవలనందించి, ది.06-05-2018న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| 1/104 | ధృవీకరించడమైనది. |
| 2/105 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/106 | 1) కార్పోరేషన్ వారే బ్యాంకు లోను తీసుకొని షాపింగు కాంప్లెక్సులు కట్టించవలసినదిగా తీర్మానించడమైనది.<br>2) హనుమాన్ పేట ప్రాంతములో ఆట స్థలాలు ఎక్కడా లేనందు వలన యువత, విద్యార్థినీ విద్యార్ధులు, పిల్లలు మరియు క్రీడాకారుల సౌకర్యార్థం ఆ ప్రాంతంలో ప్లే-గ్రౌండ్ ఏర్పాటు చేయుటకు ఆమోదించడమైనది.<br>3) కార్పోరేషన్ వారే బ్యాంకు ద్వారా లోను తీసుకొని షాపింగు కాంప్లెక్సులు కట్టించవలసినదిగా ఆమోదించడమైనది.<br>4) కార్పోరేషన్ వారే బ్యాంకు ద్వారా లోను తీసుకొని షాపింగు కాంప్లెక్సులు కట్టించవలసినదిగా ఆమోదించడమైనది.<br>5) కార్పోరేషన్ వారు వేసిన కమిటీలో గౌరవ మేయరు గారిని చైర్మన్ గాను, ఆ వార్డు కార్పోరేటర్ గారిని మెంబరుగాను , ప్రతిపక్ష ఫ్లోర్ లీడరు గారిని కూడా ఇన్వాల్వ్ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/107 | ఆమోదించడమైనది.<br>పై అంశము నందు శ్రీమతి బి.నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా తమ డిసెంట్ నోట్ ను యిచ్చినారు:-<br>ఈ కార్యాలయం లేఖ No.Rc.E3-155972/2016, dt.02-12-2016 లో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి దీపముల విభాగమునకు మూడు సర్కిళ్లలో (AC-1, 2 & 3) గల సర్వీసబుల్ మరియు అన్- సర్వీసబుల్ పాత ఎలక్ట్రికల్ మెటీరియల్సును విజయవాడ నగరపాలక సంస్థ వారిచే నిర్ణయించబడిన రేట్ల ప్రకారము ఆక్షన్ పద్ధతి ద్వారా వేలం వేయవలసినదిగా MSTC విజయవాడ వారిని కోరగా ది.06-02-2018 మరియు ది.07-02-2018 నాడు ఆక్షన్ నిర్వహించినారు. అయితే సర్వీసబుల్ మెటీరియల్ కు VMC వారు ఎస్టిమేట్ చేసిన అమౌంట్ రూ.1,37,66,500/-లు అయితే MSTC వారు ఎస్టిమేట్ చేసిన అమౌంట్ రూ.34,55,504/-లు అంటే 5 రెట్లు తక్కువగా MSTC వారు ఎస్టిమేట్ చేశారు. కనుక, ఈ ఆమోద తీర్మానమును వ్యతిరేకిస్తూ సర్వీసబుల్ మెటీరియల్ VMC క్రింద ఉంచవలసినదిగా ప్రతిపాదిస్తూ YCP గా డిసెంట్ నోట్ సమర్పించడమైనది.<br>**రికార్డు చేయడమైనది.** |

| | |
|---|---|
| 5/108 | అఫీసు వారు తక్షణమే చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 6/109 మరియు 24/127 | ఆమోదించడమైనది.<br>పై అంశము నందు ఈ క్రింది వై.ఎస్.ఆర్.సి.పి. సభ్యులైన శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ మరియు శ్రీమతి షేక్ బీజాన్ బి లను సభ నుండి సభాధ్యక్షుల వారు సస్పెండ్ చేసినారు. |
| 7/110 | ఆమోదించడమైనది. |
| 8/111 | ఆమోదించడమైనది. |
| 9/112 | కార్పోరేటర్లు వారికి కేటాయించిన నిధుల నుండి స్వర్గపురి అభివృద్ధికి ఖర్చు చేయవలసినదిగా కమీషనరు గారికి లెటరు ద్వారా ఇచ్చిన ఆ నిధుల మొత్తాన్ని స్వర్గపురికి ఉపయోగించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 10/113 | మైనారిటీ కోటా క్రింద కేటాయించిన నిధుల నుండి అభివృద్ధి చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 11/114 | ఆమోదించడమైనది. |
| 12/115, 26/129 మరియు 27/130 | వాయిదా వేయడమైనది. |
| 13/116 | ప్రతిపాదనను ఆమోదిస్తూ, వెంటనే తగు చర్యలు తీసుకోనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 14/117 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 15/118 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 16/119 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 17/120 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకోనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 18/121 | ఉర్దూ స్కూల్ పనులు వెంటనే మొదలు పెట్టవలెనని, తమ్మిన పోతరాజు స్కూలులో 6, 7 తరగతులు ఏర్పాటు చేయుటకు వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 19/122 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 20/123 | ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరడమైనది. |
| 21/124 | ఆమోదించడమైనది. |
| 22/125 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 23/126 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 25/128 మరియు 28/131 | ప్రస్తుతము పని జరుగుచున్నది కాబట్టి ప్రత్యేకమైన తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 29/132 | ప్రస్తుతము పని జరుగుచున్నది కాబట్టి ప్రత్యేకమైన తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 30/133 | ప్రజాసాధికార సర్వే జరుగుచున్నది కాబట్టి, సంబంధింత కార్పోరేటర్లకు తప్పనిసరిగా తెలియచేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 31/134 | బి.పి.ఎస్. వలన వచ్చిన నిధులను కౌన్సిల్ ఆమోదము పొందిన పనులకు మాత్రమే కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 32/135 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 33/136 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 34/137 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 35/138 | ఆమోదించడమైనది. |
| 36/139 | ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.02.45 ని.లకు**

**సమావేశము ముగిసినది.**

సం./- కోనేరు శ్రీధర్,

మేయర్ మరియు సభాధ్యక్షులు,

విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.